# ★ ఎవరు దొంగ ★

మ్యూలర్ ఒక చిన్నవ్యాపారి. ఒక సారి తన స్నేహితుని కలుసుకోవడం కోసం రైలు ప్రయాణంచేశాడు. అతడొక చిన్నపట్టణంలో రైలుదిగాడు.

ఒక భోజనశాలలో ఒకగది అద్దెకు తీసుకున్నాడు. తరువాత తనస్నేహితుని యింటికివెళ్ళాడు మ్యూలర్

స్నేహితులిద్దరూ చాలా సేపటివరకు అవీ-యివీ మాట్లాడుకున్నారు. రాత్రిచాలా పొద్దు పోయిన తరువాతగాని మ్యూలర్కు తనువచ్చి ఎంతసేపయిందో తెలియలేదు.

మ్యూలర్ తన స్నేహితునివద్ద సెలవు తీసుకొని, యింటివైపుకు నడక సాగించాడు.

ఆ నగరవీధులు గాఢమైన అంధకారంతో నిండివున్నాయి. ఎంతోకష్టంమీద తన బసకు దారితెలుసుకున్నాడు మ్యూలర్. అయితే వీధుల్లో ఎవ్వరులేరు.

అకస్మాత్తుగా అడుగుల సవ్వడి విన్నాడు మ్యూలర్ నిజమే! ఒకమనిషి పక్కవీధిలోంచి వస్తున్నాడు.

తన జాగ్రత్తలో వుండడంకోసం మ్యూలర్ కొంచెంపక్కగా నడవసాగాడు. అయితే చివరికిమ్యూలర్ అవస్తున్న మనిషితో ఢీకొనకతప్పలేదు.

ఆ మనిషి ఒకక్షమాపణ చెప్పుకొని ముందుకు సాగిపోయాడు.

మ్యూలర్ ఒకటి, రెండు క్షణాలు అలాగే నిలుచుండి పోయాడు, 'యిప్పుడు సమయమెంతయిందో?' అనుకున్నాడు మ్యూలర్. సమయమెంతో తెలుసుకోవడం కోసం జేబులో చెయ్యిపెట్టాడు. అయితే జేబులు ఖాళీగా వుండడంవల్ల చేతుల్లోకి ఏదీరాలేదు. వెయిస్కోటుకూడా ఖాళీయే!

వెంటనే మ్యూలర్ తనుఢీకొన్న మనిషి వెనుక పరుగు తీశాడు అ మనిషిని చేరగానే అతని కోటును పట్టుకుని, గట్టిగా అరిచాడు-'నా వాచ్ నాకిచ్చేయ్!' అని.

ఆమనిషి మ్యూలర్ మాటలకు చాలా భయపడ్డాడు. ఎందుకంటే మ్యూలర్ కంఠంలో అమిత కోపంధ్వనించింది. అతడు వెంటనే తనదగ్గరవున్న వాచీతీసి మ్యూలర్ చేతిలో పెట్టాడు.

మ్యూలర్ సంతోషంతో వెనుదిరిగాడు.

మ్యూలర్త్వరగా హోటల్చేరి, తనగదివైపుకు నడిచాడు.

గదివాకిలి తెరవగానే స్విచ్ వేశాడు మ్యూలర్.

యస్. వేణుగోపాల్

మ్యూలర్కళ్ళు రెండు అకస్మాత్తుగా పరుపు పక్కనే. వున్న వ్రాతబల్ల మీద పడ్డాయి.

అక్కడొకవాచీ తన యజమానికోసం ఎదురు చూస్తున్నట్లు పడివుంది.

మ్యూలర్ జేబులో చెయ్యిపెట్టి. వాచీ బయటికి తీశాడు. పొరపాటు గ్రహించి-'ఓహో, భగవాన్! వాచీ అమనిషిది' అంటూ తలబాదుకున్నాడు మ్యూలర్. నా సహాసికి దొంగమనేను. అమనిషికాదు. ఓహో! ఓ'

ఆ రాత్రి మ్యూలర్ ఎంతో బాధతో పడుకున్నాడు.

ఉదయం కాగానే మ్యూలర్ పోలీసును పిలిపించాడు.

పోలీసు మ్యూలర్ ఆజ్ఞానుసారం టేబులుమీదవున్న వాచీ తీసుకుని. వెళ్ళిపోయాడు.

తరువాత రైలుస్టేషన్ చేరాడుమ్యూలర్ రైలులోకి ఎక్కిన మ్యూలర్ రైలుకదిలి, చాలాదూరం పోగిన తరువాతవాచీ చూసుకున్నాడు.

ఓహో! ఓ! అది అతని వాచీకాదు అది గతరాత్రి పొరపాటుతో తీసుకుని వచ్చిన వాచీ.

తన విలువైన వాచీస్థానంలో ఎందుకు పనికిరాని వాచీ తెచ్చినందుకు మరోమారు తలబాదుకున్నాడు మ్యూలర్.

USE ALWAYS FOR COOL LUXURIOUS
&
ARISTOCRATIC LOOK

"SIRSILK FABRICS"

MANUFACTURED BY THE PIONEERING INDUSTRY OF ITS KIND IN INDIA PRODUCING ACETATE RAYON YARN AND FABRICS SUPERIOR TO OTHERARTIFICAL RAYON PRODUCTS WITH ALL THE EXQUISITE PROPERTIES.

DAINTY & DURABLE
LIGHT & LUSTROUS
EASILY WASHABLE.

THE SIRSILK LIMITED,
SIRPUR - KAGHAZNAGAR (A P.)